## విదేశాల నుంచి 'తేలిగ్గా నిధుల చెల్లింపు' అనే మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండమని ఆర్‌బిఐ కోరుతోంది

విదేశీ సంస్థలు మనదేశంలోని బ్యాంకులకు/ఆర్‌బిఐకి పంపినట్లుగాచెప్పబడే చౌక నిధులకు సంబందించన మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్తగా ఉండమని, అటువంటి వాటికి లోబడకుండా ఉండమని ఆర్‌బిఐ ప్రజలను కోరుతోంది. అటువంటి తెలియని సంస్థల పథకాలలో, ప్రకటనలలో పాల్గొనడానికి ఎటువంటి నిధులు చెల్లించవద్దని హెచ్చరిస్తోంది.

కొన్ని విదేశీ సంస్థలు, వ్యక్తులు లేదా భారతదేశంలోని వారి ప్రతినిధులు ఉత్తరాలు, ఇ-మెయిల్స్ మొ॥ వాటిద్వారా మనదేశస్తులకు, సంస్థలకు (పాఠశాలు, ఆసుపత్రులతోసహా) మన దేశంలో వారి వ్యాపారానికి సహాయం చేస్తామనే మిషతో పెద్దమొత్తాలలో విదేశీ కరెన్సీని పంపుతామని ప్రకటనలు చేస్తుంటాయని ఆర్‌బిఐ వివరిస్తోంది. ఒక్కసారి సంబంధం ఏర్పరచుకోగానే వ్యక్తుల, సంస్థల బ్యాంకు ఖాతాల వివరాలు అడుగుతాయని, కొంత మొత్తం తొలి డిపాజిట్ లేదా కమిషన్ చెల్లించమని కోరుతాయని అపుడే చెల్లింపు మొత్తం బదిలీ కాగలదని వివరిస్తాయి. వ్యక్తులు మరియు సంస్థల నుంచి కమిషన్‌గా / శుల్కంగా విదేశీ మారక చెల్లింపు జరిపేందుకు, దాని ద్వారా విదేశీ లాటరీ పథకాలు మొ॥ వాటి ద్వారా బహుమతి సొమ్ము పొందేందుకు ఆర్‌బిఐకి ఆమోదాల, స్పష్టీకరణల నిమిత్తం గతంలో వ్యక్తులు, అధికృత డీలర్ల నుండి తాఖీదులందాయి. కొన్ని విదేశీ సంస్థలు మన దేశంలోని వ్యక్తులకు, కంపెనీలకు, ట్రస్టులకు పెద్ద మొత్తాలలో రుణాలు చవకరేట్లతో ఇచ్చేందుకు ఆర్‌బిఐ వద్ద ఖాతాలో ఉంచామని, ఆర్‌బిఐ ఆమోదంతో విడుదల చేస్తామని చెబుతున్నట్లు ఆర్‌బిఐ దృష్టికి వచ్చింది. వారి క్లెయిమ్‌లను రూఢీచేసుకోవడంకోసం ధ్రువపత్రాలు, డిపాజిట్ రసీదుల ప్రతులను ఆర్‌బిఐ జారీ చేసిందని అటువంటి వారు చూపుతున్నారని తెలియవచ్చింది.

ఈ సందర్భంగా, ఆర్‌బిఐ ప్రజలను ఈ అంశాల పట్ల అప్రమత్తులై ఉండమని హెచ్చరిస్తూ ఫెమా (విదేశీ మారక యాజమాన్య చట్టం) 1999 ప్రకారం ఏరకమైన లాటరీ పథకాల్లో

పాల్గొనడం నిషేధమని స్పష్టీకరిస్తోంది. మనీ సర్క్యులేషన్ పథకం, బహుమతి, అవార్డు పురస్కారం మొత్తం పొందేందుకు చెల్లింపులు జరపడం వంటి లాటరీ పథకాల్లో పాల్గొనడం కూడా నిషేధమే అని తెలియజేస్తోంది. నిధులను పంపిణీ నిమిత్తం మన దేశంలోని వ్యక్తుల, కంపెనీల, ట్రస్టుల పేరిట ఆర్‌బిఐ ఎటువంటి ఖాతాను నిర్వహించదని ఈ సందర్భంగా స్పష్టీకరిస్తోంది.

**జి. రఘురాజ్**

డిప్యూటి జనరల్ మేనేజర్

పత్రికా ప్రకటనః2007-2008/770